క్లుప్తంగా

బహిరంగ సభ ఏర్పాట్లు పరిశీలన



స్థలాన్ని పరిశీలిస్తున్న సీఐలు, తదితరులు

జమ్మికుంట: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఈ నెల 31న నిర్వహించే కేటీఆర్ బహిరంగ సభ ఏర్పాట్లను జమ్మికుంట టౌన్ సీఐ రామచందర్‌రావు, రూరల్ సీఐ సురేష్‌లు ఆదివారం పరిశీలించారు. ఈసందర్భంగా సభకు తరలి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ట్రాఫిక్ మళ్లింపు, వాహనాల పార్కింగ్, రూట్ మ్యాప్, తదితర అంశాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఎస్‌ఐ యూనీస్‌అలీ, హెడ్ కానిస్టేబుల్ రాజేశ్వర్‌రావు, పీసీ సాగర్, కౌన్సిలర్లు భాస్కర్, పాతకాల రమేష్, దీలీప్ తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న సీఐ రమేశ్

హుజూరాబాద్: పట్టణంలోని పోలీస్ స్టేషన్ కార్యాలయం ఆవరణలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య(ఏఐఎస్ఎఫ్) క్యాలెండర్‌ను సీఐ బొల్లం రమేశ్, ఎస్‌ఐ ఆసిఫ్ ఆదివారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా విద్యార్థి ఉద్యమాలతో పాటు సామాజిక బాధ్యతతో ఏఐఎస్ఎఫ్ క్యాలెండర్ రూపొందించడం శుభపరిణామమని హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ సంపత్‌రెడ్డి, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి రాము యాదవ్, నాయకులు జూపాక శివమణి, అరవింద్, రాజేశ్, నాగ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై పోరాటాలు ఉధృతం చేస్తాం

సైదాపూర్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేఖ విధానాలు, ప్రజా సమస్యలపై సీపీఐ ఆధ్వర్యంలో పోరాటాలు ఉధృతం చేస్తామని సీపీఐ జిల్లా కమిటీ సభ్యుడు బత్తుల బాబు తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమలు కోసం పార్టీ గ్రామ స్థాయిలో ప్రజా పోరాటాలు చేస్తుందన్నారు. అందులో భాగంగా సోమవారం మండలంలోని పెరుకపల్లి, సర్వాయిపేట, గొల్లగూడెం గ్రామాల్లో పార్టీ జాతీయ కమిటీ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి పర్యటిస్తారని తెలిపారు. మండల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

బ్రహ్మశ్రీ పురస్కారం ప్రదానం



సత్యంగౌడ్‌ను సన్మానిస్తున్న నిర్వాహకులు

హుజూరాబాద్: పట్టణానికి చెందిన ప్రముఖ కవి, రచయిత నాగుల సత్యంగౌడ్‌కు జాతీయ స్థాయి బ్రహ్మశ్రీ పుస్కారాన్ని చైతన్య వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు పాలోజు రాజ్‌కుమార్ ఆదివారం హుస్నాబాద్‌లో ప్రదానం చేశారు. స్వామి వివేకనందా, నేతాజీ సుభాస్ చంద్రబోస్ జయంతోత్సవాలను సందర్భంగా అందజేశామని, సత్యంగౌడ్ సామాజిక సేవ, రచనలు, ఆధ్యాత్మిక విషయాలను కొనియాడారు. కార్యక్రమంలో గిన్నీస్ బుక్ అవార్డు గ్రహీత బ్రహ్మశ్రీ డాక్టర్ శాంతికృష్ణ ఆచార్య, డాక్టర్ వెంపటి శ్రావణ, డాక్టర్ మల్లమూజు మోహన్‌రావు, భూట్ల రాజమౌళి, మోహన్‌రావు, సంఘ శ్రీధర్, కుమ్మనపల్లి పూర్ణచందర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

నాడు | నేడు





పురాతన కట్టడాన్ని అభివృద్ధి చేస్తే భవిష్యత్ తరాలకు అద్భుతమైన చరిత్ర అందించిన వారమవుతామనే ఉద్దేశంతో సిర్సపల్లి సర్పంచ్, పాలక వర్గం ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. శిథిలావస్థకు చేరుకున్న గడిని బాగుచేసి జాతీయ పతాకం రంగులు వేయడంతోపాటు ప్రజల్లో దేశభక్తి పెంపొందేలా చేశారు. ఇప్పుడు గ్రామానికే తలమానికంగా మారింది. గడీని చూసేందుకు చుట్టు పక్కల గ్రామాల నుంచి ప్రజలు తరలివస్తున్నారు. ఊరి నడి నడిబొడ్డున సుమారు ఐదు గుంటల విస్తీర్ణంలో 1650-1700 సంవత్సరాల మధ్యలో నిర్మించారని, రజాకారులు, దొంగల నుంచి గ్రామాన్ని రక్షించుకునేందుకు గడీని నిర్మించినట్లు గ్రామస్తుల ద్వారా తెలుస్తోంది. గడీ లోపల నుంచి పైకి వెళ్లేందుకు మెట్ల మార్గం ఉంది. పైకి వెళ్లి చూస్తే గ్రామ పరిసరాలు మొత్తం కన్పిస్తాయి. జాతీయ పండుల రోజున మువ్వన్నెల జెండా ఎగురవేస్తున్నారు. శిథిలావస్థకు చేరుకున్న దాన్ని అభివృద్ధి చేయడంతో గ్రామానికి ప్రత్యేక గుర్తింపు లభించింది. ఇటీవల ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, తదితరులు సందర్శించారు. సర్పంచ్, జీపీ పాలకవర్గాన్ని ప్రత్యేకంగా అభినందించారు. - హుజూరాబాద్‌రూరల్

ఆధ్యాత్మికం

ఫిబ్రవరి 2వ తేదీ నుంచి మల్లికార్జునస్వామి జాతర



ఆలయంలో సమావేశమైన కమిటీ సభ్యులు

గన్నేరువరం: ఫిబ్రవరి 2 నుంచి 5వ తేదీ వరకు మైలారం గ్రామంలో శ్రీ మల్లికార్జునస్వామి జాతర నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ వరాల పర్శరాములు తెలిపారు. ఈసందర్భంగా జాతర ఏర్పాట్లపై ఆదివారం ఆలయంలో కమిటీ సభ్యులు, గ్రామస్తులు సమావేశమయ్యారు. మైలారం, సాంబయ్యపల్లె ప్రజలరితో 2న నల్లపోచమ్మ బోనాలు, 4న ఒగ్గు డోలు నృత్యాలతో స్వామివారి పల్లకి సేవ, 5న మల్లన్న పెద్ద పట్నాలు, కల్యాణం, జాతర నిర్వహిస్తామన్నారు. జాతరలో భక్తులకు ఇబ్బంది రాకుండా ఏర్పాట్లు చేస్తున్నామని, అధిక తరలివచ్చి దర్శించుకుని మొక్కులు చెల్లించుకోవాలని కోరారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నేటి నుంచి వార్షికోత్సవాలు

గన్నేరువరం: మండలంలోని పారువెల్ల గ్రామం శ్రీ లక్ష్మీగణపతి స్వామివారి 12వ పుష్కర వార్షికోత్సవాలు నిర్వహించడానికి ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు. సోమవారం నుంచి ఫిబ్రవరి ఒకటో తేదీ వరకు కార్యక్రమాలు జరుగుతాయని కమిటీ సభ్యులు తెలిపారు. యజ్ఞంలో పాల్గొనే దంపతులు ముందుగా వివరాలను ఆలయ కమిటీ వద్ద నమోదు చేసుకోవాలని కోరారు. చివరి రోజు నంభి వేణుగోపాలచార్య ఆధ్వర్యంలో అనుగ్రహ భాషణం, భీష్మ ఏకాదశి సందర్భంగా సాముహిక శ్రీ విష్ణు సహస్రనామ పారాయణం, సాయంత్రం స్వామి శోభాయాత్ర గ్రామ వీధుల గుండా నిర్వహించడం జరుగుతోందని భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి దర్శించుకోవాలని కోరారు. భక్తులకు ప్రతిరోజు అన్నదానం ఉంటుందని తెలిపారు.

దుబ్బ మల్లికార్జునస్వామి ఆలయంలో బోనాలు

శంకరపట్నం: మండలంలోని కేశవపట్నం మల్లికార్జునస్వామి ఆలయంలో ఆదవారం భక్తులు బోనాలు సమర్పించారు. అనంతరం పట్నాలు వేశారు. స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. మండలంలోని ముత్తారం, కేశవపట్నం గ్రామాలకు చెందిన యాదవులు స్వామివారిని ఇలవేల్పుగా కొలుస్తారు.

ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే రసమయి బాలకిషన్



చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే రసమయి

గన్నేరువరం: ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలను అన్నివర్గాల వారికి అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. తొలిపొద్దు కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండలంలోని గుండ్లపల్లి, గునుకులకొండాపూర్, చీమలకుంటపల్లి, జంగపల్లి, హన్మజిపల్లె, మాదాపూర్, గన్నేరువరంలో పర్యటించారు. లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి కల్యాణలక్ష్మి చెక్కులు, ఆడబిడ్డలకు చీరలు పంపిణీ చేశారు. పక్షపాత ధోరణి లేకుండా పార్టీలకు అతీతంగా ప్రభుత్వం పాలన అందిస్తుందన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రవీందర్‌రెడ్డి, ఆర్‌ఎస్‌ఎస్ జిల్లా కోఆర్డినేటర్ తిరుపతి, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకన్న, మహిళ విభాగం అధ్యక్షురాలు నవీన, ఎంపీటీసీ, ఉప సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు అంజనేయులు, వెంకటేశ్వర్లు, సర్పంచులు రేఖ, శారధ, సంపత్, చంద్రారెడ్డి, డైరెక్టర్లు రవి, అంజయ్య, నాయకులు లక్ష్మన్, సుధాకర్, లింగయ్య, శ్రీనివాస్, కొమురయ్య, శంకర్, ప్రభాకర్, రవి, యాదగిరి, రాజయ్య, చంద్రారెడ్డి పాల్గొన్నారు.

ఎన్నికల హామీలు నెరవేర్చాలి



మాట్లాడుతున్న బల్మూరి వెంకట్

జమ్మికుంట: ఉపఎన్నికల సందర్భంగా బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ఒకరిపై ఒకరు సవాళ్ల విసురుకుంటూ కాలయాపన చేస్తున్నారని ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ ఆరోపించారు. ఆదివారం మున్సిపల్ పరిధి కొత్తపల్లిలోని ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. నియోజకవర్గంలోని ప్రతి గడపకూ వెళ్లి సమస్యల పరిష్కరించేందుకు కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందన్నారు. ఎమ్మెల్సీ పదవి కోసం కౌశిక్‌రెడ్డి బీఆర్ఎస్‌కు అమ్ముడుపోయాడని, పదవి ఉందనే అహంకారంతో ఏదైనా చేస్తానంటే ఊరుకోమన్నారు. స్థానిక సమస్యలపై ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి, ఎమ్మెల్యే ఈటల రాజేందర్ చర్చకు రావాలని సవాల్ విసిరారు. ఇసుక రవాణాతో రోడ్లు ధ్వంసమైన ఈటల పట్టించుకోలేదని, కమాలాపూర్ నుంచి కేటీర్ బైక్ ర్యాలీ తీయడం కాదు, వావిలాల నుంచి పాదయాత్ర చేస్తే రోడ్లు , ప్రజల సమస్యలు తెలుస్తాయన్నారు. ఇసుక కాంట్రాక్టర్ల వద్ద కమిషన్లు దండుకునేందుకే జమ్మికుంటలో సభ పెడుతున్నారని ప్రశ్నించారు. మహిళ గవర్నర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కౌశిక్‌రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలు నెరవేర్చని బీఆర్ఎస్ సభను కాంగ్రెస్ శ్రేణులు అడ్డుకుంటాయని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకుల భగవాన్‌రెడ్డి , కసుబోజుల వెంకన్న, ఎగ్గని శ్రీనివాస్, ఎండీ సలీం పాషా, సుంకరి రమేష్,పూదరి రేణుక, మొలుగురి సదయ్య, సాయబ్‌హుస్సేన్, కోలుగురి కిరణ్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

శంకుస్థాపన చేశారు.. మర్చిపోయారు

హుజూరాబాద్: హుజురాబాద్ ఉపఎన్నికల్లో బీఆర్ఎస్ ఇచ్చిన హామీల అమలుపై మంత్రి కేటీఆర్ స్పందించాలని బీజేపీ నాయకులు నేరేళ్ల మహేందర్‌గౌడ్, బింగి కరుణాకర్, మాసాడి ముత్యంరావులు డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలో మాట్లాడారు. ఉపఎన్నికల సందర్భంగా నేతలు శంకుస్థాపనలు చేసి మర్చిపోయారని ఆరోపించారు. కుల సంఘ భవనాలకు నిధులు ఇస్తామని ఓట్లు దండుకున్నారని, ఎన్నికల తర్వాత హుజురాబాద్‌కు రూ.100 కోట్ల నిధులు మంజూరు చేశామంటున్న ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి పనుల వివరాలు వెల్లడించాలన్నారు. రెండో విడుత దళితబంధు నిధులు విడుదల చేయాలని, గ్రామాల్లో కేంద్రం నిధులతో అనేక అభివృద్ధి పనులు జరుతున్నాయని, పనులు కనబడకపోతే కంటి వెలుగులో కౌశిక్ రెడ్డి పరీక్షలు చేసుకోవాలని హితవు పలికారు. మహిళా అని చూడకుండా గవర్నర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీపై చర్యలు తీసుకోవాలన్నారు.

మండల కేంద్రం ఏర్పాటు చేయాలని వినతి

రామడుగు: మండలంలోని గోపాల్‌రావుపేట గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని, ఆదివారం మంత్రి గంగుల కమలాకర్‌కు తెలంగాణ జనసత్తా రాష్ట్ర అధ్యక్షుడు ముదుగంటి సుధాకర్‌రెడ్డి వినతిపత్రం అందజేశారు.

మన్‌కీ బాత్ వీక్షించిన నాయకులు

శంకరపట్నం: ప్రధాని మోదీ మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని ఆదివారం మండలంలోని మెట్‌పల్లి బూత్ అధ్యక్షుడు రమేశ్ ఇంటిలోని టీవీలో వీక్షించారు. కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు, బూత్ ఇన్‌చార్జీలు తదితరులు ఉన్నారు.

నియామకం | కార్యవర్గం

అమెరికన్ తెలుగు అసోసియేషన్ అధ్యక్షురాలిగా బొమ్మనేని మాధవి

హుజూరాబాద్‌రూరల్: అమెరికన్ తెలుగు అసోసియేషన్(ఆటా) అధ్యక్షురాలిగా హుజూరాబాద్ మండలం ధర్మరాజుపల్లి గ్రామానికి చెందిన బొమ్మనేని మాధవి నియామకమయ్యారు. ఈసందర్భంగా గ్రామ సర్పంచ్ పాకాల లక్ష్మారెడ్డి, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. 2004 సంవత్సరం నుంచి ఆటాలో అత్యున్నత బాధ్యతలు నిర్వహిస్తూ, అంచెలంచెలుగా ఎదిగి ఆటా అధ్యక్షురాలిగా ఎన్నికయ్యారని పేర్కొన్నారు.

గ్రామ రెవెన్యూ సహాయకుల కార్యవర్గం



ఎన్నికైన నూతన కార్యవర్గం

జమ్మికుంట: పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో మండలంలోని గ్రామ రెవెన్యూ సహాయకులు ఆదివారం సమావేశం నిర్వహించి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా సంజీవ్, ఉపాధ్యక్షురాలు తరంగిణి, కోశాధికారి మ్యాకమల్ల నవీన్, కార్యవర్గ సభ్యులు బిట్ల రమేష్, విజయగిరి రాజేందర్, కుర్రె నరేష్, నిమ్మకాల రాజు, కోలుగూరి మేరీ ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గానికి పలువురు అధికారులు శుభాకాంక్షలు తెలిపారు.

శాలివాహన సంఘం చిగురుమామిడి మండల కార్యవర్గం



కొంరయ్యను సన్మానిస్తున్న కార్యవర్గ సభ్యులు

చిగురుమామిడి: చిగురుమామిడి మండల శాలివాహన సంఘం కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. మండల కేంద్రంలో ఆయా గ్రామాలకు చెందిన శాలివాహనులు(కుమ్మరులు) ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అ ధ్యక్షుడిగా నాంపల్లి కొంరయ్య(సుందరగిరి), ఉపాధ్యక్షుడిగా వరికోలు మల్లేశ్(ముదిమానిక్యం), నాంపల్లి తిరుపతి(ఉల్లంపల్లి), దరిపెల్లి స్వామి (బొమ్మనపల్లి), ప్రధాన కార్యదర్శిగా నారాయణపురం శ్రీకాంత్(చిగురుమామిడి), సహాయకార్యదర్శులుగా నల్వెల్లి సమ్మయ్య, వరికోలు సంపత్, కోశాధికారిగా నారాయణపురం సంపత్, గౌరవాధ్యక్షులుగా దరిపెల్లి శ్రీనివాస్ ఎన్నికయ్యారు. వీరితో పాటు మరో 11 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

చిత్రలేఖనంలో విద్యార్థుల ప్రతిభ



బహుమతులు అందిస్తున్న బండి సంజయ్

చొప్పదండి: ప్రధాని నరేంద్ర మోదీ చేపట్టిన పరీక్షా పే చర్చ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన చిత్రలేఖనం పోటీల్లో పట్టణంలోని గీతా విద్యాలయం విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఆదివారం పోటీలో గెలుపొందిన విద్యార్థులకు కరీంనగర్ ఎంపీ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్ బహుమతులు అందించారు. అనంతరం విద్యార్థులను స్కూల్ డైరెక్టర్ గుర్రం అవంతిరెడ్డి అభినందించారు.

భవన నిర్మాణ పనులకు భూమిపూజ

రామడుగు: మండలంలోని కోరటపల్లి గ్రామంలో కుర్మ సంఘం భవన నిర్మాణ పనులకు కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కుమార్ ఆదివారం భూమిపూజ చేశారు. గ్రామానికి చెందిన పలువురు కుల సంఘాల భవనాల కోసం నిధులు మంజూరు చేయాలని వినతిపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో మాజీ మంత్రి సుద్దాల దేవయ్య, మాజీ ఎమ్మెల్యే బోడిగె శోభ, రాములునాయక్, సర్పంచ్ దర్శన్‌రావు, బీజేపీ పార్టీ మండల శాఖ అధ్యక్షులు కరుణాకర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు మేకల ప్రభాకర్ యాదవ్, నాయకులు బండ రమణారెడ్డి, ఉప్పు రాంకిషన్,నరేష్, నర్సింగం పలువురు పాల్గొన్నారు.

వైఎస్సార్‌టీపీలో పలువురి చేరిక



వైఎస్సార్‌టీపీలో చేరిన సంఘాల నాయకులు

చొప్పదండి: మండలంలోని గుమ్లాపూర్‌కు చెందిన పలువురు ఆదివారం వైఎస్సార్‌టీపీలో చేరారు. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మోదుంపల్లి విజయ్ ఆధ్వర్యంలో వివిధ సంఘాల నాయకులు పార్టీలో చేరగా కండువాలు కప్పి వైఎస్సార్‌టీపీలోకి ఆహ్వానించారు. పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తామని విజయ్ తెలిపారు. కార్యక్రమంలో గట్టయ్య, లచ్చయ్య, గట్టయ్య, లక్ష్మిరాజం, వెంకటస్వామి, లచ్చయ్య, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్‌పై ఆరోపణలు చేయొద్దు

జమ్మికుంట: బీఆర్ఎస్‌లో ఉన్నప్పుడు పదవులు పొందిన ఈటల రాజేందర్ ఇప్పుడు సీఎం కేసీఆర్‌పై ఆరోపణలు చేయడం మానుకోవాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని తన నివాసంలో 'సాక్షి'లో ప్రచురితమైన కథనాన్ని చూపిస్తూ మాట్లాడారు. హుజూరాబాద్‌కు ఏ మంత్రిని రాకుండా చేశారని, పార్టీలో ఏ నాయకుడిని ఎదగనీయకుండా చేశారని ఆరోపించారు. మానేరు ఇసుక తవ్వాకాలపై ఎన్‌జీటీకి ఫిర్యాదు చేశామని, ఎన్‌జీటీ తవ్వకాలను నిలిపి వేయాలని ఆదేశాలు ఇచ్చిందన్నారు. మానేరు పరివాహక గ్రామాల్లోని ఇసుక డంపులను రెవెన్యూ అధికారులు సీజ్ చేసి వారిపై పీడీ యాక్ట్ కేసులు నమోదు చేయాలని డిమండ్ చేశారు. వావిలాల నుంచి జమ్మికుంట వరకు రోడ్లు ధ్వంసమైనా సీవరేజ్ రూపంలో పెద్దపెల్లి జిల్లాలో గ్రామాలకు వందల కోట్లు దక్కుతున్నాయని ఆరోపించారు. నిధులు టీఎస్ఎండీసీ ద్వారా జమ్మికుంట మండలానికి కేటాయించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ నాయకులు సమష్ట కృషితో కేటీఆర్ సభను విజయవంతం చేయాలని కోరారు. నియోజకవర్గ సమస్యలను కేటీఆర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. నియోజకవర్గానికి కేటీఆర్ వరాల జల్లు కురిపిస్తారనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు నక్క సత్యనారాయణ, సత్యం తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షుల నియామకం

తిమ్మాపూర్: ఆల్ ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం మానకొండూర్ నియోజకవర్గ అధ్యక్షుడిగా తిమ్మాపూర్ మండలం ఇందిరానగర్ చెందిన సంపత్, మండల అధ్యక్షుడిగా మన్నెంపెల్లి గ్రామానికి చెందిన పార్నంది జలపతి ఎన్నికయ్యారు. జిల్లా ఉపాధ్యక్షుడు వంతడుపుల సంపత్ ఆధ్వర్యంలో ఆదివారం సంఘం సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహేశ్, జిల్లా అధ్యక్షుడు కొమురయ్య, మహిళా అధ్యక్షురాలు లతశ్రీ, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి లత, నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. నియోజవర్గంతో పాటు తిమ్మాపూర్ మండలం అంబేడ్కర్ యువజన సంఘం బలోపేతానికి కృషి చేయాలని ప్రతీ గ్రామంలో కమిటీ వేసి అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని సూచించారు. తిమ్మాపూర్ నూతన అధ్యక్షుడిగా జలపతి, గౌరవ అధ్యక్షులుగా రవీందర్,గౌరవ సలహాదారులుగా దుర్గం రాయమల్లు, ప్రధాన కార్యదర్శిగా దుర్గం అశోక్, ఉపాధ్యక్షుడిగా తూర్పాటి అజయ్ , కార్యదర్శులుగా తాటి పెళ్లి సంపత్ కుమార్, కండె అజయ్ సంయుక్త కార్యదర్శులుగా ఆసంపల్లి అశోక్, కోశాధికారిగా గాజసాగర్ ,ప్రచార కార్యదర్శిగా అలువాల సంపత్, కార్యదర్శులుగా తిరుపతి, లక్ష్మణ్, కనకయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం సంఘం కోసం కృషి చేసిన మురళిని జిల్లా సహాయ కార్యదర్శిగా నియమించారు.



తిమ్మాపూర్: ఒకే వేదికపై పూర్వ విద్యార్థులు



చిగురుమామిడి: బొమ్మనపల్లి విద్యార్థులు..

అ'పూర్వ' సమ్మేళనం

తిమ్మాపూర్/చిగురుమామిడి: కరీంనగర్ కార్పొరేషన్ 8వ డివిజన్ పరిధి అల్గునూర్ ప్రభుత్వ పాఠశాల 2002-03, చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి జెడ్పీహెచ్ఎస్ 1995-96 పదో తరగతి విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా పాఠశాలల్లో నిర్వహించిన కార్యక్రమంలో చదువుకున్న రోజులనాటి పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అనంతరం ఒకరికొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ, యోగక్షేమాలు తెలుసుకుంటూ సాయంత్రం వరకు సంతోషంగా గడిపారు. చిన్నప్పుడు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. తమను ఎంతో ఎత్తుకు చేర్చిన గురువులకు ఎల్లకాలం రుణపడి ఉంటామన్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

ఓసీ కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలి

కరీంనగర్: బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు రెడ్డి, వైశ్య కార్పొరేషన్లతో పాటు ఓసీ సామాజిక వర్గీయుల సంక్షేమానికి ప్రత్యేక నిధులు కేటాయించాలని ఓసీ సామాజిక సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు, రైతు నాయకుడు పొలాడి రామారావు డిమాండ్ చేశారు. ఈనెల 31న హుజూరాబాద్ నియోజకవర్గ పర్యటనకు వస్తున్న మంత్రి కేటీఆర్‌కు ఓసీ సంఘాల జేఏసీ తరపున రాసిన బహిరంగ లేఖ ప్రతులను ఆదివారం విలేకరుల సమావేశంలో వెల్లడించి మాట్లాడారు.